# శ్రీ మల్లికార్జున స్వామి కామాక్షితాయి దేవస్థానం, జొన్నవాడ క్షేత్రం,

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.బుచ్చిరెడ్డిపాలెం మండలం,

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా దేవస్థానంలో భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి శ్రీ స్వామి అమ్మవార్ల దర్శనం పొందినారు. ఉదయం నుండి రాత్రి వరకు ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో భక్తుల రద్దీ కొనసాగింది. దేవస్థానం అధికారులు సమగ్ర ఏర్పాట్లు చేయడంతో భక్తులకు శ్రీవాళ్ల దర్శనం సక్రమంగా ఆధ్యాత్మిక వాతావరణంలో నిర్వహించబడింది. భక్తులు ఉదయం శ్రీ స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు అభిషేకములు, లఘున్యాస అభిషేకములు భక్తిశ్రద్ధలతో జరిపించారు.

దేవస్థాన చైర్మన్ శ్రీ తిరుమూరు అశోక్ రెడ్డి పాలక మండలి సభ్యులు శ్రీమతి పెన్నతురు సుమలత శ్రీ కీలుకుప్ప శ్రీనివాసులు ముంగర సుధాకర్ శివరాత్రి చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ శ్రీ ఆళ్ల శ్రీనివాసులు రెడ్డి గారు కార్యనిర్వహణాధికారి శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానం రంగనాయకులపేట నెల్లూరు వారు, ఏర్పాట్లు పర్యవేక్షించారు.

భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన క్యూలైన్లు, తాగునీటి సదుపాయం, మజ్జిగ చలివేంద్రం, ఉచిత ప్రసాద వితరణ, పాలు పంపిణీ, దాతలు సహకారం తో అన్నదానం కార్యక్రమం నిర్వహించబడినవి. ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలు, భక్తి పాటకచ్చేరి కార్యక్రమాలు



భక్తులను అలరించాయి. పోలీస్ శాఖ సహకారంతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయబడింది. వైద్యశిబిరం, రెవెన్యూ, పంచాయితీ, విద్యుత్, సేవాదళం ద్వారా భక్తులకు అవసరమైన సేవలు అందించబడినవి. రాత్రి ప్రత్యేక పూజలు, వెండి రథం పై శ్రీ స్వామి అమ్మవారు ప్రాకారోత్సవం, శ్రీ స్వామి వారికి లింగోద్భవ కాల అభిషేకం, వెండి నంది సేవ గ్రామోత్సవం, జాగరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో అత్యంత వైభవంగా నిర్వహించబడినవి.

తిరుమూరు అశోక్ రెడ్డి చైర్మన్
మరియు ధర్మకర్త మండల సభ్యులు



అర్వభూమి వెంకట శ్రీనివాసులు రెడ్డి
సహాయ కమీషనరు
మరియు కార్యనిర్వహణాధికారి



# మంత్రి నారాయణ దాతృత్వంతో నెల్లూరు సిటీలో చిరు వ్యాపారులు లాభపడ్డారు.

నెల్లూరు పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.
తోపుడు బండ్లతో తమ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నారు.
తోపుడు బండ్లతో నెల్లూరులో చిరు వ్యాపారులకు అండగా నిలబడిన మంత్రి నారాయణ గారు మంత్రి నారాయణసహకారం మరువలేమంటున్న చిరు వ్యాపారులు
నారాయణ గారే మళ్లీ మళ్లీ నెల్లూరు సిటీ నుంచి గెలవాలని పేద ప్రజల ఆకాంక్ష.
ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు మామిడాల మధు
4 వ డివిజన్ అధ్యక్షుడు కనసాని ఆది నారాయణ రెడ్డి మరియు మణి, సుమన్, పెంచలయ్య, తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఆమంచర్ల గ్రామం నందు భారత్ సింధూర్ ఇండస్ట్రియల్ పార్క్ సందర్శన కార్యక్రమం.



నెల్లూరు పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.

నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని ఆమంచర్ల గ్రామం నందు భారత్ సింధూర్ ఇండస్ట్రియల్ పార్క్ సందర్శన కార్యక్రమ ఏర్పాట్లను పరిశీలించిన టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి. ఆమంచర్ల గ్రామం నందు మొత్తం 59.61 ఎకరాలలో భారత్ సింధూర్ ఇండస్ట్రియల్ పార్క్, అందులో మొదటి దశలో 29.62 ఎకరాలలో 7కోట్ల రూపాయలతో పనులు పూర్తి. భారత్ సింధూర్ ఇండస్ట్రియల్ పార్క్ ను రేపు ఉదయం 9:30 గంటలకు సందర్శించనున్న నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కావున ఆసక్తిగల పారిశ్రామికవేత్తలు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా ఆహ్వానిస్తున్నాము.టిడిపి నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పై కార్యక్రమంలో టిడిపి నాయకులు జి.వెంకటేశ్వర్లు నాయుడు (జి.వి.ఎన్.),మల్లినేని వేణు నాయుడు, వాకా వెంకటేశ్వరులు, గంగయ్య, దాసరి అశోక్, తదితరులు పాల్గొన్నారు



# వైభవంగా మహాశివరాత్రి వేడుకలు శైవ క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 15

మహాశివరాత్రి సందర్భంగా శైవ క్షేత్రాలకు భక్తులు పోటెత్తారు. పరమశివుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు శివనామ స్మరణతో శైవ క్షేత్రాలు పులకించాయి. కావలి, ఉదయగిరి నియోజకవర్గం లోని శైవ క్షేత్రాల్లో ఆదిదంపతులైన పార్వతీ పరమేశ్వరులకు విశేష అభిషేకాలు, పూజలు నిర్వహించారు. కావలి పట్టణంలోని దుర్గా భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి ఆలయం, బ్రాహ్మణక్రాకలోని దక్షిణ కాశీగా పేరొందిన శివాలయం, చిన్నక్రాక లోని పర్వత వర్ధిని సమేత రామలింగేశ్వర స్వామి ఆలయం, జలదంకి లోని జానకి రామలింగేశ్వర స్వామి ఆలయాల్లో ఉదయం విశేష అభిషేకాలు, పూజలు, కల్యాణోత్సవాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. రాత్రి తెప్పోత్సవం, గ్రామోత్సవములను కనుల పండువ గా చేపట్టారు. రాత్రి జాగారం చేసే భక్తుల కోసం భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. బ్రాహ్మణక్రాక శివాలయంలో ఆలయ చైర్మన్ రామాల శివకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో శివపార్వతులకు ప్రత్యేక పూజలు అభిషేకాలు, జరిగాయి.

# శ్రీకాళహస్తి బ్రహ్మోత్సవాల్లో అర్ధనారీశ్వర స్వామి ఆలయంలో ఢిల్లీ బాబు ప్రత్యేక దర్శనం





శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి,15 :
శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయం బ్రహ్మోత్సవాల సందర్భంగా అనుబంధ దేవాలయమైన శ్రీ అర్ధనారీశ్వర స్వామి ఆలయంలో ఆలయ చైర్మన్‌తో కలిసి ఢిల్లీ బాబు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు పొందుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తి భావంతో నిండిన ఈ సందర్శన అక్కడి భక్తుల్లో ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని నింపింది. బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్న వేళ ఇలాంటి దర్శనాలు ప్రజలకు మరింత ప్రేరణగా నిలుస్తున్నాయి

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ను సద్వినియోగం చేసుకోండి

తిరుపతి/పెన్ పవర్/ ఫిబ్రవరి 15



ప్రతి సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించే డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఐఏఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ఫిబ్రవరి 16 వ తేది సోమవారం ఉదయం 10 గంటల నుండి 2 గంటల వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం, 10.30 నుండి 11.30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఫోన్ ద్వారా పిర్యాదులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి ఎన్.మౌర్య ఐఏఎస్ గారు తెలియజేశారు.లి
గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపరచాలని కమిషనర్ తెలిపారు.

# భక్తులతో కలిసి స్వామివారి సేవలో పాల్గొన్న నేతలు మహాశివరాత్రికి విశేష ఏర్పాట్లు



శ్రీకాళహస్తి ,పెన్ పవర్ ,ఫిబ్రవరి ,15 :
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులను క్యూలైన్లలో కలిసి ఆలయ సౌకర్యాలపై స్వయంగా అడిగి తెలుసుకున్నారు.భక్తులు స్పందిస్తూఆలయంలో పుష్పాలంకరణలు అద్భుతంగా ఉన్నాయని, ఎన్నడూ లేని విధంగా వేగవంతమైన దర్శనం కలిగిందని, క్యూలైన్లలో సౌకర్యాలు చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు

# సోమిరెడ్డి వ్యాఖ్యలపై కాకాణి కామెంట్.

పొదలకూరు పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.
సోమిరెడ్డి చాల తెలివిగా కాకుటూరు భూములు తాను అమ్మలేదని శివుని ఎదుట తెలియ చెప్పాడు..సోమిరెడ్డిని మేము సూటిగా అడిగేది సాయంత్రం లోపల నీవు వెళ్లే శివాలయాలలో ఎక్కడైనా శివుని ముందు నిలబడి రాజకీయాలలో తాను ఎన్నడూ అవినీతికి పాల్పడలేదని ప్రమాణం చేయగలడా..ఇరిగేషన్ పనులలో తాను ఒక్క రూపాయి కూడా ముడుపులు తీసుకోలేదని శివుని ఎదుట ప్రమాణం చేయగలడా...పొదలకూరు లేఔట్ భూములలో యజమానుల ద్వారా తాను ఎటువంటి లబ్ధి పొందలేదని ప్రమాణం చేయగలడాకాకుటూరు శివాలయం భూములు ఆక్రమించి ,లేఔట్ వేసిన యజమానుల దగ్గర నుండి తనకు ఎటువంటి డబ్బులు ముట్టలేదని, ప్రమాణం చేయగలడాలి



తాను పామాయిల్ ట్యాంకర్ల అసోసియేషన్ పేరిట డబ్బులు దండుకోవడం లేదని ,శివుని ఎదుట ప్రమాణం చేయగలడా.సర్వేపల్లి లో గ్రావెల్ దోపిడీలో తనకి గాని, తన కుమారుడికి గాని ,ఎటువంటి వాటాలు లేవని శివుని ఎదుట ప్రమాణం చేయగలడా..సోమిరెడ్డికి చిత్తశుద్ధి ఉంటే పై అంశాల మీద శివుని ఎదుట ప్రమాణం చేసి, తన నిజాయితీని నిరూపించుకోవాలి కానీ , డొంక తిరుగుడు మాటలతో దయచేసి తప్పించుకునే ప్రయత్నం చేయవద్దు, శివయ్యతో ఆటలాడొద్దు

# రాష్ట్ర అభివృద్ధిసంక్షేమానికి బ్లూప్రింట్ ఈ బడ్జెట్: -ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

గూడూరు, పెన్ పవర్, ఫిబ్రవరి,15:
రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే బ్లూప్రింట్‌లా ఈ ఏడాది బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ, కోట్లాది ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్‌గా ఈ బడ్జెట్ నిలుస్తుందని తెలిపారు.అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్లకు కృతజ్ఞతలు తెలిపారు.



మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు, సాగునీటికి రూ.18,224 కోట్లు, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం అభినందనీయం అన్నారు. సంక్షేమానికి మొత్తం రూ.91,527 కోట్లు కేటాయించడంతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలిపారు. పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు, వైద్యరంగానికి రూ.19,306 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించడాన్ని స్వాగతించారు.విజన్ 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేలా ఈ బడ్జెట్ దోహదపడుతుందని ఎమ్మెల్యే అభిప్రాయపడ్డారు

# శివరాత్రి రోజు శివుడి సన్నిధిలో చెబుతున్నా... నేను ఆ పాపం చేసివుంటే నాశనమైపోతా





నెల్లూరు పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.

కాకుటూరు శివాలయం భూమి విషయంలో తనపై వచ్చిన ఆరోపణపై తీవ్రంగా స్పందించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వెంకటాచలం మండలంలోని కనుపూరు శ్రీ మూలస్థానేశ్వర స్వామి దేవస్థానం, అడవిలోని అభయలింగేశ్వర స్వామి దర్శనం అనంతరం కాకుటూరులోని శ్రీ రాజరాజేశ్వరి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్న సోమిరెడ్డి

అడవిలోని శివాలయంలో శ్రీ అభయ లింగేశ్వరస్వామికి స్వయంగా అభిషేకం చేసిన సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

కాకుటూరు శివాలయం వద్ద మీడియాతో సోమిరెడ్డి కామెంట్స్

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పలు శివాలయాలను సందర్శించి పరమేశ్వరుడిని దర్శించుకుంటున్నాను

తోటపల్లిగూడూరు, మనుబోలు, కనుపూరు, అడవిలో శివాలయం దర్శనం అనంతరం కాకుటూరులో శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నాను

కాకుటూరులోనూ భక్తుల సంఖ్య భారీగా ఉంది. ఆ ఆలయాన్ని అభివృద్ధి చేసుకుని భక్తులకు వసతులు మెరుగుపరిచేందుకు కృషి చేస్తా ఆలయ కమిటీతో చర్చించి దేవాదాయ శాఖ మంత్రితో పాటు అధికారులను సంప్రదించి అవసరమైన నిధులు సాధిస్తాను అడవిలో శివాలయం అయితే జనజాతరను తలపిస్తోంది..మధ్యాహ్నానికే 40 వేల మంది భక్తులు వచ్చారని నిర్వాహకులు తెలిపారు వచ్చే ఏడాది శివరాత్రి ఉత్సవాల నాటికి అక్కడ కూడా అవసరమైన వసతులు కల్పించేందుకు చర్యలు చేపడతా అధికారులతో కలసి సమీక్ష నిర్వహించి అవసరమైన చర్యలు తీసుకుంటాం అటవీ భూమికి ప్రత్యామ్నాయ ఇచ్చే భూములు ఇచ్చే ప్రతిపాదనను ప్రభుత్వం దృష్టిలో పెడతా

సాయంత్రం కృష్ణపట్నం, పొదలకూరు శివాలయాలనుకూడాసందర్శించబోతున్నాను కృష్ణపట్నం శివాలయం భూములను పోర్టు కోసం సేకరించినప్పుడు ఎకరాకు రూ.3 లక్షలకు బదులు రూ.7 లక్షలకు పైగా ఇప్పించాం ఈ రోజు ఆ దేవాలయానికి సంబంధించిన బ్యాంకు ఖాతాలో రూ.100 కోట్లకు పైగా డిపాజిట్ ఉంది..బంగారం కూడా భారీగా ఉంది దేవాలయాలంటే మాకు మొదటి నుంచి ఒక బాధ్యత

మా కుటుంబం అల్లీపురంలో వందేళ్లుగా ముక్కోటి ఉభయంతో పాటు శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం నిర్వహిస్తోంది

సాయిబాబా మందిరంలో ఏటా గురుపూర్ణిమ ఉత్సవాలు జరుపుతున్నాం

నెల్లూరులోని శబరి శ్రీరామ క్షేత్రంలో పార్వేట ఉత్సవానికి మేం ఉభయకర్తలు వ్యవహరిస్తున్నాం మా కుటుంబ భూములను దేవాలయాలకు అప్పగించాం అలాంటి కుటుంబం నుంచి వచ్చిన నేను కాకుటూరు శివాలయం భూమిని కోటి రూపాయలకు అమ్మేశానని ఆరోపణలు చేశారు శివుడి సన్నిధిలో ఉండి చెబుతున్నాను...నేను అలాంటి పాపం చేసివుంటే నాశనమైపోతాను

నేను తప్పు చేసివుంటే ఆ పరమేశ్వరుడు నన్ను ఒక్క నిమిషం కూడా ప్రాణాలతో ఉంచకూడదు వీలైతే 10 మందికి సాయం చేశాం...అప్పులు చేశాం...ఆస్తులు అమ్ముకున్నాం కానీ ఎప్పుడూ ఊళ్లోళ్ల నోళ్లు కొట్టలేదు కోటి రూపాయలకు దేవుడి భూమి అమ్మేశానని నాపై శాపనార్థాలు పెట్టిన తర్వాతే ఈ గుడిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాను ఎవరో దాతలిచ్చిన భూమిని నేను కోటి రూపాయలకు అమ్మేసుకున్నానని నెల్లూరులో దేవాదాయ శాఖ కార్యాలయం ముందు భజనలు చేయించారు

కళాశాల రోజుల నుంచి 50 ఏళ్లుగా రాజకీయాలు చూస్తున్నా...ఇలాంటి పరిస్థితులు నెల్లూరు జిల్లా రాజకీయ చరిత్రలోనే లేవు తల్లిదండ్రులను దూషించడం,,,వ్యక్తిత్వ హననానికి పాల్పడే వారిని ఎప్పుడూ చూడలేదు

శివాలయాల సందర్శనలో భాగంగా కాకుటూరు శివాలయానికి రాగానే నాపై చేసిన ఆరోపణలు గుర్తుకొచ్చాయి

జిల్లాకు రూ.92 కోట్ల ఇరిగేషన్ నిధులు వస్తే నేను రూ.100 కోట్లు తినేశానంట....నెల్లూరు రూరల్, కోవూరు, కావలి, ఉదయగిరి, ఆత్మకూరు, వెంకటగిరి నిధులను కూడా నేనే తిన్నానంట

పాపాలు చేసే వారిని కంట్రోల్ చేసే బాధ్యత కూడా ఆ పరమేశ్వరుడిపైనే ఉంది

అలాంటి వారిని ఒక చూపు చూడాలని దేవున్ని కోరుకుంటున్నాను

జన్మనిచ్చిన తల్లిదండ్రులను దూషించే వారిని రాజకీయాలకు అతీతంగా కఠినంగా శిక్షించేలా చట్టసవరణ చేయాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరాను

# పాకెట్ మనీ-పక్షుల పూట

బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.

చిన్నారి దాతృత్వం సమాజానికి పెద్ద సందేశం

పట్టణాల పరుగులో మనుషులు బిజీ అయిపోయినాడ ప్రకృతి మాత్రం నిశ్శబ్దంగా ఆకలితో ఎదురుచూస్తోంది. ఇలాంటి సమయంలో ఓ చిన్నారి చూపిన దాతృత్వం సమాజాన్ని ఆలోచింపజేస్తోంది.తల్లిదండ్రులు ఇచ్చే పాకెట్ మనీని ఖర్చు చేయకుండా దాచుకుని, పార్క్‌లో పక్షులు, కుందేళ్లకు తృణధాన్యాలు కొనుగోలు చేసి ఆహారం పెడుతోంది విద్యార్థిని యనమల నిత్యశ్రీ 08 తరగతి , ఎక్సెన్స్ పాఠశాల. చిన్న చేతుల్లో పెద్ద హృదయం ఎలా ఉంటుందో ఆమె చర్య స్పష్టంగా చూపిస్తోంది.చాక్లెట్లు, ఆటబొమ్మలు కొనాలనే వయసులోడ జొన్నలు, సజ్జలు, కొర్రలు కొనుగోలు చేసి పార్క్‌కు చేరింది. గింజలు చల్లి పక్షులు గుంపులుగా చేరి తింటుంటేడ పక్కనే కుందేళ్లు ఆహారం ఆస్వాదిస్తుంటే ఆమె ముఖంలో కనిపించే ఆనందం మాటల్లో చెప్పలేనిది.పట్టణాల్లో పెరుగుతున్న కాంక్రీట్ అడవుల మధ్య పక్షులకు ఆహారం దొరకడం కష్టమవుతున్న వాస్తవం తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో ఈ చిన్నారి





చర్య పర్యావరణ పరిరక్షణకు చిన్న అడుగు అయినా, సమాజానికి పెద్ద పాఠంగా నిలుస్తోంది.పార్క్ సందర్శకులు కూడా ఆమెను చూసి ప్రేరణ పొందుతున్నారు. "దాతలు ముందుకు రావాలిడ పక్షులు, జంతువులకు తృణధాన్యాలు అందించాలి" అనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.సమాజంలో దాతృత్వం పెద్ద మొత్తాల్లోనే ఉండాలనే భావన తప్పు. చిన్న సహాయం కూడా గొప్ప మార్పుకు దారితీస్తుంది. ఈ చిన్నారి చూపించిన మార్గం అదే చెబుతోంది.ప్రకృతితో మన అనుబంధాన్ని మరచిపోతున్న వేళడ ఓ విద్యార్థిని మనసు మనల్ని మళ్లీ ప్రకృతి వైపు తిప్పుతోంది. పాకెట్ మనీతో ప్రారంభమైన ఈ ప్రయాణండ పర్యావరణ చైతన్యానికి నాంది కావాలి

# ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ తో జనసేన పార్టీ క్రియాశీలక

నెల్లూరు పెన్ పవర్ ( కళ్యాణ్) ఫిబ్రవరి 15.

సభ్యత్వాల శ్రీకారం కార్యక్రమం లో పాల్గొన్న కిషోర్ గునుకుల జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా ప్రారంభించారు. సభ్యత్వ నమోదుకు రూ.2 కోట్లు విరాళంగా అందించి తొలి సభ్యత్వాన్ని స్వయంగా తీసుకోవడం ద్వారా కార్యకర్తలకు ఆదర్శంగా నిలిచారు.కిషోర్ గునుకుల జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకొని ఆశయాలకు అనుగుణంగా పనిచేసేవారిని "ఉద్యమి", పార్టీ సిద్ధాంతాలకు కొత్త తరాన్ని ఆకర్షిస్తూ సభ్యత్వాలు నమోదు చేసేవారిని "సాధక్", ప్రజారాజకీయ పోరాటాలకు పరోక్షంగా సమయం, ఆర్థిక, సాంకేతిక, మేధా సహకారం అందించేవారిని "ప్రదాత"గా పిలుస్తామని ప్రకటించడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

150 మందితో ప్రారంభమైన పార్టీ ప్రయాణం లక్షలాది సభ్యులతో మహోద్యమంగా మారడం, ఎన్నికల తర్వాత 12.98 లక్షల సభ్యత్వాలకు చేరుకోవడం జనసేన పెరుగుతున్న ప్రజాభిమానానికి నిదర్శనం అని నాయకత్వం స్పష్టం చేసింది.

ఈ చారిత్రాత్మక కార్యక్రమంలో నెల్లూరు సిటీ నుంచి అత్యధిక క్రియాశీలక సభ్యత్వాలు నమోదు చేసిన నెల్లూరు జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల పాల్గొనడం గర్వకారణం.నెల్లూరు సిటీ తరఫున సభ్యత్వ నమోదు ప్రక్రియలో ముందంజలో నిలిచి పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన ఆయనకు ప్రత్యేక అభినందనలు వెల్లువెత్తాయి. అనంతరం అధ్యక్షుల వారితో అల్పాహారం విందులో కలిసి పాల్గొనడం జరిగింది జనసేన బలోపేతానికి, పార్టీ ఆశయ సాధనకు నెల్లూరు సిటీ ఎల్లప్పుడూ అగ్రగామిగా నిలుస్తుందనే సంకల్పాన్ని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.



# ఉపాధి చట్టంపై షర్మిల ఆరోపణలు అవాస్తవం

### - గ్రామీణాభివృద్ధి, అవినీతి నిర్మూలనే బిజెపి లక్ష్యం

### - బిజెపి జిల్లా నాయకులు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, మారెళ్ల బ్రహ్మా రెడ్డి

కావలి ఆర్ సి ఇంచార్జ్ పెన్ పవర్ ఫిబ్రవరి 15

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకంలో అవినీతికి తావు లేకుండా కొత్త సంస్కరణలతో వికసిత్ భారత్ చట్టం పేరుతో ఈ పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకంపై కాంగ్రెస్ నాయకురాలు వైయస్ షర్మిల ఆరోపణలు వాస్తవాలు కాదని బిజెపి జిల్లా కార్యదర్శి లు వడ్డే శ్రీనాథ్ రెడ్డి, మారెళ్ల బ్రహ్మారెడ్డిలు అన్నారు.



ఆదివారం వారు జలదికి బిజెపి కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధి, అవినీతి నిర్మూలన లక్ష్యంగా పనిచేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకం పై సరైన అవగాహన లేకుండా వైఎస్ షర్మిల మాట్లాడడం హేయమైన చర్యని విమర్శించారు. ఇటీవల ఆమె కావలి రూరల్ మండలం ఆముదాలదిన్నెలో ఈ పథకం రద్దు అయిందని, దీనిని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని అసత్య ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం ఆమె అవివేకానికి నిదర్శనం అన్నారు. 2025 లో ప్రారంభమైన ఉపాధి హామీ పథకం లో ఫేక్ జాబ్ కార్డులు, మధ్యవర్తులు అవినీతి, మృతుల పేరుతో చెల్లింపులు, లీకేజీలు లాంటి వ్యవస్థతో పథకం అవినీతిమయంగా తయారైంది అన్నారు. 2014లో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల కోసం ఉన్న ఈ పథకంలో అవినీతి ఎందుకు ఉండాలని భారతీయ పార్టీ ప్రత్యేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. అందులో భాగంగానే ఉపాధి హామీ పథకం పేరును వికసిత్ భారత్ గా నామకరణం చేసి ప్రజలకు స్థిరమైన జీవనోపాధి కల్పించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. బిజెపి ప్రభుత్వం తెచ్చిన సంస్కరణలతో ఈ పథకంలో ఎలాంటి అవినీతికి తాగుండదని అన్నారు కూలీలకు నేరుగా నగదు, ఫోటో హాజరు, పారదర్శకత, ప్రతి పని ప్రజలకు కనిపించేలాగా ఈ పథకమును అమలు చేయడం జరిగిందన్నారు. గతంలో ఈ పథకంలో కేవలం గుంతలు తవ్వడమే ఉండేదన్నారు. వికసిత్ భారత్ ఏర్పాటుతో చెక్ డాములు, ఫార్మ్ పాండ్లు, గ్రామీణ రోడ్లు లాంటి పనులు కూడా ఈ పథకంలో ఉంటాయన్నారు. పని దినాలను కూడా వంద రోజుల నుండి 125 రోజులకు పెంచడం జరిగిందన్నారు. ఈ పథకం లో బడ్జెట్ పెరిగి, పారదర్శకత, అవినీతి లేకుండా పథకాన్ని కొనసాగిస్తుండగా రద్దు చేశారు అని తప్పుడు ఆరోపణలు ఎందుకు చెబుతున్నారని మండిపడ్డారు. తెలంగాణలో పాదయాత్ర చేసి కొత్త పార్టీ పెట్టి కాంగ్రెస్ పై తీవ్రమైన ఆరోపణలు చేసి, మళ్లీ అదే కాంగ్రెస్ లో చేరి ఇప్పుడు పేదల పక్షపాతిగా మాట్లాడటంను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. భారతీయ జనతా పార్టీ పేదల పక్షాన నిలబడే పార్టీ అని, ప్రధాని మోడీ ఆధ్వర్యంలో భారతదేశము సర్వతో ముఖాభివృద్ధి వైపు పయనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ముడి కిషోర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఒంటేరు రాకేష్ రెడ్డి, రాష్ట్ర కిసాన్ మోర్చా డ్రైనేజీ సెల్ కొకన్వీనర్ చల్ల హనుమ రెడ్డి, నేలపాటి ముసలయ్య, కుట్టు పోయిన ప్రవీణ్ కుమార్, మాతిన వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

